క్లుప్తంగా

ఎన్‌హెచ్‌ఆర్‌సీ జాయింట్ సెక్రెటరీగా జయరాజ్



పర్వతగిరి : నేషనల్ హ్యూమన్ రైట్స్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) కమిటీ జిల్లా జాయింట్ సెక్రెటరీగా గారె జయరాజ్ నియమితులయ్యారు. ఈ మేరకు వరంగల్‌లో జరిగిన సమావేశంలో జయరాజ్‌కు జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య శుక్రవారం నియామక పత్రాన్ని అందజేసి మాట్లాడారు. జయరాజ్ పర్వతగిరి మండల ఇన్‌చార్జిగా చురుకైన పాత్ర పోషిస్తున్న క్రమంలోనే జిల్లా జాయింట్ సెక్రెటరీగా నియమించినట్లు తెలిపారు. జయరాజ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు మాంచాలక్క, భాస్కర్, లక్ష్మి, జిల్లా నాయకులు బానోతు జవహర్‌లాల్, మురళీకృష్ణ, కోమట్ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ యూత్ కన్వీనర్ల నియామకం




రాణాప్రతాప్ రాజ్‌కుమార్

నర్సంపేట : బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ కన్వీనర్లుగా పట్టణానికి చెందిన గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, దుగ్గొండి మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన శానబోయిన రాజ్‌కుమార్‌లను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శుక్రవారం నియమించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. రాణాప్రతాప్‌రెడ్డి ఖానాపురం, నర్సంపేట, నెక్కొండ మండలాలు, శానబోయిన రాజ్‌కుమార్ దుగ్గొండి, చెన్నారావుపేట, నల్లబెల్లి మండలాలను పర్యవేక్షిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా రాణాప్రతాప్‌రెడ్డి, రాజ్‌కుమార్ మాట్లాడారు. నియోజకవర్గంలోని యువతను ఏకం చేసి ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి కృషి చేస్తామని చెప్పారు.

గృహలక్ష్మి పథకాన్ని వినియోగించుకోవాలి



పర్వతగిరి : పేదలు గృహలక్ష్మి పథకాన్ని వినియోగించుకోవాలని చింతనెక్కొండ సర్పంచ్ గటిక సుష్మ మహేశ్ కోరారు. మండలంలోని ఆ గ్రామంలో గృహలక్ష్మి కింద మంజూరైన లబ్ధిదారుల ఇంటి నిర్మాణ పనులను గ్రామ ఇన్‌చార్జ్ పట్టాపురం ఏకాంతంగౌడ్‌తో కలిసి శుక్రవారం సర్పంచ్ సుష్మ ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ దేవేందర్, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తశం శెట్టి రఘు, ఎంపీటీసీలు కాట్రోజు మౌనిక రాజు, సుభాషిణి వాసు, కార్యదర్శి జీడి ప్రసాద్, వార్డు సభ్యులు జీడి గట్టయ్య, మాదురి రాజు, తదితరులు పాల్గొన్నారు.

15 నుంచి వైజ్ఞానిక మహాసభలు

ఖానాపురం : మహబూబ్‌నగర్‌లో ఈనెల 15 నుంచి 17 వరకు 5వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలు నిర్వహించనున్నట్లు డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాకయ్య, మండల ప్రధాన కార్యదర్శి మాలోతు జగన్ తెలిపారు. మండలంలోని దబ్బీర్‌పేట, బుధరావుపేట గ్రామాల్లోని ప్రభుత్వ హైస్కూళ్లలో ఆ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మహాసభల వాల్‌పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం యాకయ్య, జగన్ మాట్లాడారు. ప్రభుత్వం విద్యారంగం వ్యతిరేఖ విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు. కోర్టు కేసులను సాకుగా చూపుతూ ఉపాధ్యాయుల ఉద్యోగోన్నతులను వాయిదా వేయడం సరికాదన్నారు. ఉపాధ్యాయులకు డీఏ, ఐఆర్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు వెంకట్రాం, రాజశేఖర్, సురేందర్, లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

9న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల మహాధర్నా

గీసుకొండ : సమస్యల పరిష్కారం కోసం ఈనెల 9న హైదరాబాద్‌లోని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ కార్యాలయం ఎదుట నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగుల మహాధర్నా నిర్వహిస్తామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామా రాజేశ్‌ఖన్నా తెలిపారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. ఎన్‌హెచ్‌ఎం స్కీంలో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేసి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కొన్నేళ్లుగా 17 వేల మంది ఉద్యోగులు నామమాత్రపు వేతనాలతో పని చేస్తున్నారని తెలిపారు. గతంలో సమ్మె చేయగా ప్రభుత్వం హామీ ఇచ్చి విస్మరించిందని విమర్శించారు. మహాధర్నాకు ఉద్యోగులు తరలిరావాలని కోరారు.

రైతులకు మెరుగైన సేవలు

● ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



డీసీసీబీ బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నల్లబెల్లి : రైతులకు మెరుగైన సేవలందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన డీసీసీ బ్యాంకు నూతన బ్రాంచ్‌ను డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావుతో కలిసి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్యాంకు సేవలను నల్లబెల్లి, దుగ్గొండి మండలాల ప్రజలు సద్వినియోగించుకోవాలని సూచించారు. ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామినాయక్, డీసీసీబీ వరంగల్ సీఈఓ చిన్నారావు, జీఎం శ్రీధర్, డీజీఎంలు రాజశేఖర్, కురువానాయక్, ఎంపీపీ ఊడుగుల సునీత, డీసీసీబీ డైరెక్టర్ చెట్టుపల్లి మురళీధర్, డీసీఓ సంజీవరెడ్డి, నర్సంపేట, మహ్మదాపురం నాచినపల్లి పీఏసీఎస్ అధ్యక్షులు మోరాల మోహన్‌రెడ్డి, ఊరటి మహిపాల్, సుకినే రాజేశ్వర్ రావు, సర్పంచ్ నానబోయిన రాజారాం, ఎంపీటీసీ జన్ను జయరావు, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యురాలు ఎండీ నజీమా, మేనేజర్ నరేందర్, సీఓ నాగెల్లి మొగిలి పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై చేరిక

నర్సంపేట : అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం దుగ్గొండి మండలం మహ్మదాపురం గ్రామానికి పలు పార్టీలకు చెందిన 16 కుటుంబాలు ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరాయి. కార్యక్రమంలో నాయకులు రాణాప్రతాప్‌రెడ్డి, తిరుపతి, రాంరాజ్, గ్రామ ఉపసర్పంచ్ నేదురు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

● నియోజకవర్గ నాయకురాలు ఝాన్సీరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఝాన్సీరెడ్డి

రాయపర్తి : రానున్న ఎన్నికల్లో గెలిచి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ నాయకురాలు అనుమాండ్ల ఝాన్సీరెడ్డి తెలిపారు. మండలంలోని బంధనపల్లి, కొత్తూరు, ఏకేతండా, సూర్యతండా గ్రామాల్లో 'గడప గడపకు కాంగ్రెస్–పల్లెపల్లెకు ఝాన్సమ్మ' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఝాన్సీరెడ్డి ఎగరేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అనేక సార్లు గెలిచిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమాల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్, మహిళా అధ్యక్షురాలు ఉష, మండల అధ్యక్షురాలు ఈగ మునిత, నాయకులు మాచర్ల ప్రభాకర్, సరికొండ కృష్ణారెడ్డి, ముద్రబోయిన వెంకన్న, మాజీ సర్పంచ్ కొడగాని ఉమ యాదగిరి, నీలయ్య, మహేందర్‌రెడ్డి, విక్రమ్‌రెడ్డి, వల్లపు కుమార్, భాస్కర్, మురళి, బాబు, ఉల్లెంగుల యాదగిరి, ఓరుగంటి వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



వర్ధన్నపేట : ఇంటర్నేషనల్ టీచర్స్ డే సందర్భంగా వరంగల్‌లోని బిర్లా ఓపెన్ మైండ్ స్కూల్‌లో లయన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందుకున్న మండలంలోని నల్లబెల్లి ప్రభుత్వ పాఠశాల పీఈటీ గుగులోతు సోమన్న, ఎస్‌జీటీ పరిపూర్ణాచారిలను పాఠశాల ఆవరణలో హెచ్‌ఎం రమేశ్‌బాబు, ఉపాధ్యాయులు శుక్రవారం శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో పీఎస్ హెచ్‌ఎం కొర్ర రాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుళ్లుగా ఎంపికైన వారికి..



పర్వతగిరి : మండలంలోని రావూరుకు చెందిన గుగులోతు చందులాల్, గుగులోతు సుమన్, గుగులోతు మురళి, గుగులోతు మౌనిక పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైన క్రమంలో వారిని సర్పంచ్ సంతోశ్ గ్రామంలో శుక్రవారం శాలువా కప్పి సన్మానించారు. ఎంపికైన వారిని అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అమిలాలు, పంచాయతీ కార్యదర్శి రాజు, రమేశ్, యాకయ్య, నాగరాజు, దేవీలాల్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై పోలీసుల దాడులు దుర్మార్గం



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

నర్సంపేట : ఢిల్లీ పోలీసులు న్యూస్ క్లిక్ పోర్టల్ జర్నలిస్టులపై దాడులు చేయడం దుర్మార్గమని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ అన్నారు. న్యూస్ క్లిక్ కార్యాలయంపై పోలీసుల దాడిని నిరసిస్తూ పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద ఆ సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను శుక్రవారం దహనం చేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడారు. ఢిల్లీ పోలీసులు 47 మంది జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన తీరు దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వ తీరును అన్ని వర్గాల ప్రజలూ ఖండించాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాకేశ్, నాయకులు తిరుపతి, నితిన్, వినోద్, శివమణి, కిశోర్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో ఈగ మల్లేశం చేరిక



ఈగ మల్లేశాన్ని పార్టీలోకి ఆహ్వానిస్తున్న కేటీఆర్

ఖిలా వరంగల్ : సీనియర్ రాజకీయ నేత ఈగ మల్లేశం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా శుక్రవారం ఖిలా వరంగల్ వాకింగ్ గ్రౌండ్ ప్రాంగణంలో ఆయనకు రాష్ట్ర మంత్రి కేటీఆర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఈగ మల్లేశం రాకతో పార్టీకి మరింత బలం పెరిగిందని చెప్పారు. ఆయన సేవలను పార్టీ ఉపయోగించుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, ఎంపీలు మాలోతు కవిత, వద్దిరాజు రవిచంద్ర, మేయర్ సుధారాణి, శాసన మండలి చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, కుడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ధరణి పోర్టల్‌తో రైతులకు ఇబ్బందులు



ఆశీర్వాద యాత్రలో మదన్‌కుమార్, నాయకులు

ఖానాపురం : రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌తో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి, నర్సంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ మదన్‌కుమార్ తెలిపారు. మండలంలోని అశోక్‌నగర్, మంగళవారిపేట, బుధరావుపేట, ఖానాపురం గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన ప్రజాఆశీర్వాద యాత్ర సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం రైతు రాజ్యంగా ఊదరగొడుతుండగా రైతుల సమస్యలు పరిష్కరించకపోవడం సిగ్గుచేటన్నారు. బహుజనులు ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పుష్పతలయ, రాములు, శ్రీకాంత్, లక్ష్మీనారాయణ, యాకయ్య, రవి, మధుసూదన్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధిపై చర్చకు సిద్ధం



సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణారెడ్డి

చెన్నారావుపేట : మండల అభివృద్ధిపై చర్చకు సిద్ధంగా ఉన్నామని బీఆర్‌ఎస్ మండల కన్వీనర్, వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పాదయాత్రల పేరుతో ప్రజల వద్దకు వచ్చి ఏం చేశారో, ఏం చేస్తారో చెప్పాలన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. మున్నేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించగా వక్రీకరించి మాట్లాడడం తగదని చెప్పారు. సమావేశంలో ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ తిరుపతి, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు రఫీ, మల్లయ్య, కృష్ణచైతన్యరెడ్డి, ఎంపీటీసీలు శ్రీను, మహేందర్, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

నూతన అంగన్‌వాడీ భవనాన్ని నిర్మించాలి

చెన్నారావుపేట : మండలంలోని ఉప్పరపల్లిలో నూతన అంగన్‌వాడీ భవనాన్ని నిర్మించాలని మాజీ సైనికుడు చింతకింది శివకృష్ణ, సీపీఎం నాయకుడు పరికి మధూకర్ ప్రభుత్వాన్ని కోరారు. శిథిలావస్థలో ఉన్న అంగన్‌వాడీ భవనాన్ని శుక్రవారం వారు పరిశీలించి మాట్లాడారు. భవనం శిథిలావస్థకు చేరడంతో విద్యార్థులు, బాలింతలు, గర్భిణులు ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందన్నారు. ప్రజాప్రతినిధులు స్పందించి నూతన భవనాన్ని నిర్మించాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళనలు తప్పవని చెప్పారు. కార్యక్రమంలో గొల్లపల్లి స్వామి, అనుమాండ్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతోనే అభివృద్ధి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కళావతి

సంగెం : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తేనే మండల అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ కళావతి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. సమావేశానికి 9 శాఖల అధికారులు హాజరు కాకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. వారిపై చర్యలకు కలెక్టర్‌కు సిఫార్సు చేస్తామన్నారు. సభ్యులు మాట్లాడుతూ రైతులకు ఉద్యానవన శాఖ అధికారులు సరైన అవగాహన కల్పించడం లేదని చెప్పారు. వ్యవసాయ భూముల్లో లూజ్ లైన్లను సరి చేయాలని గతంలో పలుమార్లు చెప్పినా విద్యుత్ శాఖ అధికారులు స్పందించడం లేదని వాపోయారు. ఐబీ అధికారులు తూముల మరమ్మతులు చేయించడంలో విఫలం అయ్యారని చెప్పారు. ఊకల్, సంగెం మీదుగా అన్నారం, తొర్రూరుకు, మండల కేంద్రం నుంచి గవిచర్ల మోడల్ స్కూల్ విద్యార్థులకు ఉపయోగపడేలా బస్సు సర్వీసులు నడపాలని కోరారు. మత్స్యశాఖ అధికారులు చెరువుల్లో చేప పిల్లలు పోసేటపుడు స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఐసీడీఎస్ అధికారుల వద్ద సరైన సమాచారం లేదని ఫిర్యాదు చేశారు. మండల కేంద్రంలో మహిళల కోసం పబ్లిక్ టాయిలెట్లు నిర్మించాలని చర్చించారు. సమావేశానికి 33 మందిలో కేవలం ఆరుగురు సర్పంచ్‌లు మాత్రమే హాజరు కావడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సమావేశంలో జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి

● 'బాలాజీ చైర్మన్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి



మాట్లాడుతున్న రాజేంద్రప్రసాద్‌రెడ్డి

నర్సంపేట రూరల్ : విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని ముందుకు సాగాలని బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి కోరారు. మండలంలోని లక్నేపల్లి శివారులోని బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసూటికల్ సైన్స్ (బిప్స్) కళాశాలలో బీఫార్మసీ మొదటి సంవత్సర, ఫార్మడీ విద్యార్థులకు శుక్రవారం నిర్వహించిన ఓరియెంటేషన్ ప్రోగ్రాంకు ఆయన ముఖ్యఅతిథిగా ఆయన హాజరై ప్రసంగించారు. విద్యార్థులు ఎంచుకున్న రంగంలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ రాజేశ్వర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్యాంసుందర్, అకాడమిక్ కోఆర్డినేటర్ నారాయణ, ఏఓ సురేశ్, విభాగాధిపతులు అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయం



నెక్కొండ : భూమి పూజ చేస్తున్న నాయకులు

నెక్కొండ : మహిళలు సాధికారత సాధించడమే ధ్యేయంగా ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందని నెక్కొండ పీఏసీఎస్ చైర్మన్ మారం రాము, నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేశ్ యాదవ్ తెలిపారు. మండల కేంద్రంలోని నాలుగు వీఓ సంఘాలకు సంబంధించిన భవన నిర్మాణానికి శుక్రవారం వారు భూమి పూజ చేసి మాట్లాడారు. వీఓల సంఘం ప్రతినిధులు, సీఏల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి రూ.25 లక్షలు మంజూరు చేశారని చెప్పారు. అనంతరం గృహలక్ష్మి పథక లబ్ధిదారులు చేపట్టిన ఇండ్ల నిర్మాణాలను వారు ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి శివకుమార్, ఉపసర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, పట్టణ యూత్ అధ్యక్షుడు బొడ్డుపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన

గీసుకొండ : 16వ డివిజన్ పరిధిలోని కీర్తినగర్ కాలనీలో రూ.50 లక్షలతో చేపట్టిన వాసవీ మాత కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ శంకుస్థాపన చేశారు.

కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు శివ, డివిజన్ అధ్యక్షుడు పోగుల సంజీవ, ప్రధాన కార్యదర్శి కక్కెర్ల రవితేజ, మండల అధ్యక్షురాలు కొండ రాధ, నాయకులు గోరుకంటి లక్ష్మణ్‌రావు, ఇమ్మడి శ్యాం తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ పనులు ప్రారంభం

చెన్నారావుపేట : మండలంలోని ఎల్లాయగూడెంలో గ్రామైఖ్య సంఘం మహిళా భవన నిర్మాణ పనులను జెడ్పీటీసీ బానోతు పత్తినాయక్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి సహకారంతో భవన నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మంద జయ జనార్దన్, ఉపసర్పంచ్ కందికొండ విజయ్‌కుమార్, నాయకులు సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

విద్యార్థుల కృతజ్ఞతా ర్యాలీ



నర్సంపేట : పట్టణానికి మెడికల్ కాలేజీ మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బిట్స్, జయముఖి, డిగ్రీ, ఫార్మసీ, ఒకేషనల్ కళాశాలల విద్యార్థులు శుక్రవారం కృతజ్ఞతా ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

డాక్టరేట్



చెన్నారావుపేట : మండలంలోని కోనాపురం గ్రామ శివారులోని కాల్‌నాయక్ తండాకు చెందిన గుగులోతు సమ్ములునాయక్–లక్ష్మి దంపతుల కొడుకు కిషన్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి రసాయన శాస్త్ర విభాగంలో డాక్టరేట్ అందుకున్నాడు. ఈ సందర్భంగా కిషన్ విలేకరులతో మాట్లాడారు. తాను రాసిన 11 పరిశోధన పత్రాలు ఇంటర్నేషనల్ జర్నల్స్‌లో ప్రచురితమైనట్లు తెలిపారు. డాక్టర్ శివకుమార్ ఆధ్వర్యంలో పరిశోధన చేసినట్లు చెప్పారు. 'నైట్రోజన్, ఆక్సిజన్, హెటిరో సైకిల్స్ సంశ్లేషణ కోసం పెల్లడియం ఉత్ప్రేరక వ్యూహాలు' అంశంపై చేసిన పరిశోధనకు గాను పీహెచ్‌డీ పట్టా అందించినట్లు వివరించారు.

బతుకమ్మ చీరల పంపిణీ



దుగ్గొండి : మండలంలోని గిర్నిబావిలో ఎంపీపీ కాట్ల కోమల, చలపర్తిలో జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ మహిళలకు శుక్రవారం బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో సర్పంచులు కూస సమత రాజు, ముదరకోల శారద, రైతుబంధు జిల్లా డైరెక్టర్ కాట్ల భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

టిఫిన్ బాక్సులు, వాటర్ బాటిళ్ల పంపిణీ

రాయపర్తి : మండలంలోని కాట్రపల్లిలో ఉపాధి హామీ కూలీలకు ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం టిఫిన్ బాక్సులు, వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ రేణుక యాకయ్య, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మండల శ్రీధర్ మాట్లాడారు. కార్యక్రమంలో అన్వర్, రైతు కన్వీనర్ కత్తి యాకయ్య, గుమ్మడిరాజు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి రూ.లక్ష విరాళం

పర్వతగిరి : మండల కేంద్రంలో చేపట్టిన కంఠ మహేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి స్థానిక సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు శుక్రవారం రూ.లక్ష విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రంగు జనార్ధన్ గౌడ్, ఎంపీటీసీ మాడుగుల రాజు, టీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రంగు కుమార్, గౌడ సంఘం అధ్యక్షుడు పుల్లూరు సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుళ్లుగా సైనిక్ కాలేజ్ విద్యార్థుల ఎంపిక

ఖానాపురం : మండలంలోని అశోక్‌నగర్ గిరిజన సైనిక్ డిగ్రీ కళాశాల విద్యార్థులు కానిస్టేబుళ్లుగా ఎంపికైనట్లు డైరెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడారు. కళాశాలకు చెందిన దేవరాజ్ రాజు, కుస్నోత్ నవీన్, ఎర్ర వంశీ, దొంగ్రే అజయ్, జాదవ్ రవి పరీక్షల్లో ఉద్యోగాలు పొందినట్లు తెలిపారు.

పద్మశాలి సంఘం మండల కమిటీ ఎన్నిక

ఖానాపురం : పద్మశాలి సంఘం మండల కమిటీని మండల కేంద్రంలో శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కుడికాల సాంబయ్య, ఉపాధ్యక్షులుగా చిట్యాల వీరన్న, పల్నాటి శ్రీను, ప్రధాన కార్యదర్శిగా తవుటి చిన్న రమేశ్, కార్యదర్శులుగా సత్యనారాయణ, లింగబత్తుల యాకస్వామి, కోశాధికారిగా దేవులపల్లి నర్సింహారావు, సభ్యులుగా వెంగళ శ్రీను, ములుక రమేశ్, గడ్డం కుమారస్వామి, కోడెం వెంకటరమణ, చిట్యాల దయాకర్, మేరుగు సాంబయ్య ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు భద్రయ్య, నాయకుడు మోహనకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అరెస్టు అప్రజాస్వామికం

గీసుకొండ : రాష్ట్ర మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా తమను పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రుద్రప్రసాద్ అన్నారు. పోలీసులు శుక్రవారం నాయకులను అదుపులోకి తీసుకుని వదిలేసిన తర్వాత ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ అభిలాశ్, జిల్లా నాయకులు సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

నెక్కొండ : మండల కేంద్రంలోని చల్లా గోదాంలో పని చేసిన హమాలీ పైస సదానందం ఇటీవల విద్యుద్ఘాతానికి గురై మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఆ గోదాం యజమాని శుక్రవారం రూ.50 వేల సాయం అందజేశారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ గోదాం బాధ్యుడు శ్రీనివాస్, గోదాం ఇన్‌చార్జ్ రమేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

పరామర్శ

రాయపర్తి : మండలంలోని కొత్తూరుకు చెందిన రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ మందాటి సుదర్శన్‌రెడ్డిని అతడి తండ్రి సోమిరెడ్డి ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో ఎర్రబెల్లి ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషా దయాకర్‌రావు శుక్రవారం పరామర్శించారు. సోమిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహానాయక్, జెడ్పీటీసీ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీకి..

రాయపర్తి : ఎంపీపీ అనిమిరెడ్డిని అతడి తండ్రి బుచ్చిరెడ్డి ఇటీవల మృతి చెందిన క్రమంలో కొండూరు గ్రామస్తులు పరామర్శించారు. బుచ్చిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ఆవుల కేశవరెడ్డి, ఎల్లగౌడ్, సోమన్న, దేవేందర్, ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చెన్నారావుపేట : రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా నేడు (శనివారం) ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో ఏఈ జోగానంద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి



సామగ్రి అందజేస్తున్న ఎంపీపీ, తదితరులు

ఖానాపురం : గ్రామీణ ప్రాంత యువత క్రీడల్లో రాణించాలని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు కోరారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో పంచాయతీలకు క్రీడాకిట్లను ఎంపీపీ శుక్రవారం పంపిణీ చేసి మాట్లాడారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలను వినియోగించుకుని నైపుణ్యం పెంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, ఎంపీడీఓ సుమనవాణి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కాస ప్రవీణ్‌కుమార్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకటనర్సయ్య, నాయకులు బాలరాజు, వెన్ను పూర్ణచందర్, గొర్రె రవి, మౌళాన, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.